నల్లగుట్టను పరిరక్షించుకోవాలి



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 05 నవంబరు, 2026 | పేజీలు : 08

అటవీ భూములను సంరక్షించాలి

చెరువులు సంరక్షణ, అభివృద్ధికి చర్యలు చేపట్టాలి
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల : అటవీ శాఖ అధికారులు అటవీ భూములను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. అటవీ భూములు, వన్యప్రాణుల సంరక్షణ, చెరువులు సంరక్షణ, అభివృద్ధి సిట్ నియామకం తదితర అంశాలపై అటవీశాఖ, పోలీస్, రెవెన్యూ, నీటి పారుదల, మత్స్య, వ్యవసాయ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పి మహేశ్ బి.గితే, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ నియామకం, అటవీ భూముల ఆక్రమణలపై చర్యలు, అటవీ భూములకు సంబంధించిన సమస్యలు, ఆక్రమణలు, రెవెన్యూ, ఫారెస్ట్ రికార్డుల పరిశీలన, భూముల సరిహద్దుల గుర్తింపు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ భూములకు సంబంధించిన రికార్డులు, పట్టా భూములు, ప్రభుత్వ భూముల వివరాలను క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను గుర్తించాలని, ఫారెస్ట్, రెవెన్యూ భూముల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల అధికారులు సంయుక్తంగా భూముల సరిహద్దులను పరిశీలించడం జాయింట్ సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. భూములు ఆక్రమించేవారిపై జంతువులను వేటాడేవారిపై నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పర్యావరణ పరిరక్షణకు దోహదం

చెరువులు, నీరు నిల్వ ఉండే భూములు ప్రకృతి సమతుల్యతలో కీలకమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఆయా వనరులు భూగర్భ జలాల పెరుగుదలకు, పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 157 వెట్ ల్యాండ్స్ గుర్తించామని వెల్లడించారు. ఆయా వెట్ ల్యాండ్స్ హద్దులు, పూర్తి విస్తీర్ణం, ఎఫ్‌టిఎల్‌ను రెవెన్యూ , సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, అటవీ శాఖ, నీటి పారుదల ఇతర శాఖల సమన్వయంతో సర్వే, మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. వాటి అభివృద్ధి కోసం అటవీ శాఖకు ప్రతిపాధనలు పంపాలని ఆదేశించారు. వలస, స్థానిక పక్షులు, జంతువులకు ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే పర్యాటక రంగం అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో చెరువులు కబ్జా నుంచి రక్షించవచ్చని స్పష్టం చేశారు. మొక్కల,చేపలపెంపకం, పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.

ముందస్తు సమాచారం ఇవ్వాలి

అటవీ శాఖ భూముల్లో మొక్కలు నాటే ఇతర కార్యక్రమాల నిర్వహణపై తమకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని ఎస్పితెలిపారు. అటవీ భూముల ఆక్రమణ ఇతర అంశాలపై అటవీ శాఖతో కలిసి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, ఆర్‌డిఓలు శ్రీధర్ బాబు, కెఎస్.బి.కుమారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, నీటి పారుదల శాఖ అధికారి దయాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అష్టల్ బేగం, ఎఫ్‌ఆర్‌ఓలు నాగేశ్వర్ రావు, శీతల్, మున్సిపల్ కమీషనర్లు లోకేశ్, ఖదీర్ పాషా, ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపల్లిని ప్రత్యేక కరువు జిల్లాగా ప్రకటించాలి

సిపిఐ జాతీయ నాయకుడు చాడ వెంకటరెడ్డి



ప్రజాపక్షం/పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా ను ప్రత్యేక కరువు జిల్లాగా ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతి రైతుకు రూ.50 వేల ఆర్థిక సహాయం అందించాలని సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలంలోని గొల్లపల్లి, కనుకుల, కనగర్తి తదితర గ్రామాల్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కరువు యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చాడ వెంకటరెడ్డి గ్రామాల్లోని పర్యటించి వరి పంట పరిస్థితులను పరిశీలించి, రైతులను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో అకాల వర్షాలతో వరి పంట దెబ్బతిందని, రాబోయే యాసంగిలో నీరు లేని పరిస్థితి ఉందని, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో 14 మండలలో సర్వే నిర్వహించి కరువు మండలాలుగా ప్రకటించాలని అన్నారు. వర్షాభావ పరిస్థితులు,వాతావరణ మార్పులు, సాగునీటి కొరత, విద్యుత్ సమస్యలు తదితర కారణాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని,కేవలం కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకోవడం కాకుండా క్షేత్రస్థాయిలో రైతులకు వాస్తవంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . రైతుల పక్షాన సిపిఐ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.ఈ కరువు యాత్రలో సూర్య మానస్,నవీన్, శేఖర్,మణికంఠ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ నీటి చుక్కను ఒడిసిపట్టాలి

ఎల్ నినో నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి
తాగునీటికి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



ప్రజాపక్షం/కరీంనగర్: ఎల్‌నినో నేపథ్యంలో జిల్లాలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చ ర్యలు చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించా రు. నీటి వృథాను అరికట్టి, ప్రతి నీ టి చుక్కను ఒడిసిపట్టేలా ప్రజలను చైతన్యపరచాలని సూచించారు.బుధవారం రాత్రి ఐడిఓసిలో వివిధ శాఖల అ ధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశ ంలో ఆమె మాట్లాడారు. రాబోయే రోజుల్లో తాగునీ టి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకు ండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. ప్ర స్తుతం రిజర్వాయర్లలో ఉన్న నీటి నిల్వలు, తాగునీటి పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

జలసిరి పనులకు ప్రాధాన్యం

గ్రామాల్లో జలసిరి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు. ఇంటికో గుంట, రైతు పొలంలో ఫామ్ పాండ్ నిర్మించేలా ప్రజలను, రైతులను చైతన్యపరచాలన్నారు. వర్షపు నీటిని సమర్థంగా ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలని సూచించారు.ప్రజలు విద్యుత్తును పొదుపుగా వినియోగించేలా అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. నీరు, విద్యుత్తు వృథాను అరికట్టడం ద్వారా రాబోయే రోజుల్లో ఎదురయ్యే సమస్యలను అధిగమించవచ్చని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలతో పాటు కూరగాయలు, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగంలో ఎదురయ్యే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్‌పి సిఇఒ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్, డిపిఒజగదీశ్వర్, ఎన్‌పిడిసిఎల్ డిఇ (టెక్నికల్) ఉపేందర్, మిషన్ భగీరథ అధికారులు శ్రీనివాస్, రామ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



వివరాలు మెయిన్‌లో...

పకడ్బందీగా రీ సర్వే పనుల నిర్వహణ: కలెక్టర్ సత్యప్రసాద్



ప్రజాపక్షం/జగిత్యాల : రీ సర్వే పనులను పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు . జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి,తొంబారావు పేట్ గ్రామాల్లో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న రీ సర్వే పనుల పురోగతిని, సర్వే నిర్వహిస్తున్న విధానాన్ని, భూ రికార్డుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా,పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.రైతులు, భూయజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వే ప్రక్రియను చేపట్టాలని,భూముల హద్దులు,విస్తీర్ణం తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. సర్వే సమయంలో ఎదురయ్యే సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రీ సర్వే ద్వారా భూ రికార్డుల్లో ఖచ్చితత్వం ఉండేలా చూడాలని,నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్‌డిఓ జీవాకర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే పట్టణాల అభివృద్ధి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే
చింతకుంట విజయరమణ రావు

ప్రజాపక్షం/పెద్దపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పట్టణాల అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరామన్నారు. బుధవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని 5వ వార్డులో రూ.3.85 కోట్లతో, 9వ వార్డులో 2.45 కోట్లతో, 10వ వార్డులో రూ.3.24 కోట్లతో,11వ వార్డుల్లో 2.93 కోట్ల యూ.ఐ.డి.ఎఫ్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో రూ.62.23 కోట్ల యూ.డి.ఐ.ఎఫ్ నిధులు మంజూరు చేసుకోవడం జరిగిందని వాటితో పెద్దపల్లి పట్టణం సుందరంగా మారుతుందని అన్నారు. అలాగే పెద్దపల్లి పట్టణంలో రూ. 7 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నామని నిధులు కూడా మంజూరు అయ్యాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, డబల్ రోడ్లు, సెంట్రల్ లైటింగ్లు, అనేక రకాల అభివృద్ధి పనులు చేపడుతున్నామని ప్రజలందరూ గమనించాలి అని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు,అభివృద్ధి పనులు అవసరం ఉన్నా ప్రజా ప్రతినిధులను , అధికారులను సంప్రదించాలని వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు , పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నుప్పు ఇలా మల్లయ్య,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ఐదవ వార్డ్ కౌన్సిలర్ గుజ్జుల కుమార్,స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు,వార్డు ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు దుస్తులు అందజేత

ప్రజాపక్షం / గన్నేరువరం: గన్నేరువరం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల జిల్లాస్థాయి నిర్వహించిన కబడ్డీ పోటీలలో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారికి లయన్స్ క్లబ్ ఆఫ్ గన్నేరువరం ఆధ్వర్యంలో విద్యార్థులకు టీ షర్ట్స్, బహుమతి అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు బాలయ్య, గంప వెంకన్న, బొడ్డు సునీల్, బూర శ్రీనివాస్, తెల్ల భాస్కర్, జీల ఎల్లయ్య, ఎంఇఒ రామయ్య, పాఠశాల కమిటీ చైర్మన్ బుర్ర మల్లేశం గౌడ్‌పాల్గొన్నారు.

వజ్రమ్మ వర్ధంతికి హాజరైన ఎమ్మెల్యే

ప్రజాపక్షం /కొత్తపల్లి : కరీంనగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు మాతృమూర్తి వజ్రమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం కొత్తపల్లి మండలం బావుపేట గ్రామంలోని ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరై వజ్రమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బావుపేట గ్రామ సర్పంచ్ పెంచాల ఆంజనేయులు, బద్దిపల్లి గ్రామ సర్పంచ్ తాండ్ర శ్రీనివాస్, కొత్తపల్లి మండల బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిపి పిల్లి మహేశ్, మాజీ వైస్ ఎంపిపి తిరుపతి నాయక్, బిఆర్ఎస్ నాయకులు ఆరే అనిల్, కడారి శ్రీనివాస్, పిట్టల రవీందర్, పెరుక లక్ష్మన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఒ



ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మన్నెగూడెం లింగారెడ్డి తోట నుంచి బంటు గంగారం తోట వరకు వి.బి.జి. రామ్‌జీ పథకం ద్వారా రోడ్డుకు ఇరువైపులా ఉపాధి హామీ కూలీలు చేపడుతున్న కందకాల తవ్వకం పనులను బుధవారం ఎంపిడిఒ సిహెచ్. గణేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించి, కూలీలు చేపడుతున్న పనుల వివరాలను ఆయన తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ తిమ్మని అంజయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పక్కనపెట్టి రాజకీయాలు చేయడం తగదు

సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ : కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుగా మారిందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలక వర్గంలో కీలకంగా ఉన్నవారే ప్రస్తుతం బిజేపి పాలకవర్గంలో కొనసాగుతున్నారని అలాంటి వారు మారిపోయారని భావించడం ఎలా సాధ్యమని కేంద్ర మంత్రి బండి సంజయ్ ను ప్రశ్నించారు. దంపుయార్డు సమస్య, విలీన గ్రామాల అభివృద్ధి, అంతర్గత రహదారుల నిర్మాణం, పౌర సేవల మెరుగుదలపై దృష్టి సారించకుండా రెండు పార్టీలు పరస్పర ఆరోపణలతో కాలక్షేపం చేస్తున్నాయని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకుల వద్ద నిజంగా ఆడియో రికార్డులు ఉంటే ప్రజల ముందు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ అభివృద్ధి, సంక్షేమం కోసం నిధులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉందని మంత్రుల సహకారంతో వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజకీయ విమర్శలు మాని నగర అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీ రెండు పార్టీల వ్యవహారాలను ప్రజల ముందు బట్టబయలు చేస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ గంట శ్రీనివాస్‌తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జీడి రమేశ్, దన్న సింగ్, షబానా మహమ్మద్, దండి రవీందర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, కుర్ర పోచయ్య, లక్కిరెడ్డి కిరణ్ రెడ్డి,సాయిరాం, జిలుకర రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రవళికకు ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల నివాళి

ప్రజాపక్షం/కరీంనగర్: విధి నిర్వహణలో మరణించిన ఆర్‌టిసి కార్మికురాలు ప్రవళికకు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నివాళులర్పించి..ఆమె కుటుంబానికి సంతాపాన్ని, సానుభూతి తెలియజేశారు. కరీంనగర్ రీజినల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గ సమావేశం బద్ధం ఎల్లారెడ్డి భవన్ ఎఐటియుసి కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ గౌరవాధ్యక్షుడు కంది అశోక్ రెడ్డి, చైర్మన్ ధర్మన్ సమ్మయ్య, రీజినల్ కార్యదర్శి కొమురయ్య మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికురాలు ప్రవళికకు రావలసిన బెనిఫిట్స్ వెంటనే ఆర్టీసీ యాజమాన్యం చెల్లించాలని కోరారు. రీజనల్ లో అన్ని రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని, అధికారులందరూ సహకరించాలని, రీజనల్ లో డ్రైవర్లకు, కండక్టర్లకు ఇతర సిబ్బందికి సెలవుల మంజూరులో, సిక్ లీవ్ లలోతొ పాటు ఇతర సమస్యలైన యూనియన్ కు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కరీంనగర్ రీజినల్ నూతన కమిటీని 31 మందితో ఎన్నుకున్నారు. 15 మందిని ఆఫీస్ బేరర్స్ గా 16 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా కంది అశోక్ రెడ్డి, చైర్మన్ గా, అధ్యక్షుడిగా గణపతి,వర్కింగ్ ప్రెసిడెంట్ .ఎం శివకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఏవై.రెడి, వి. దేవయ్య,టీవీ ప్రసాద్, ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా కే కొ మురయ్య యాదవ్, కార్యదర్శులుగా పి రజిత,సిహెచ్ శ్రీనివాస్, జె. రవి, వి మహేందర్,జె జ్యోతి, ఏ శ్రీనివాస్, కోశాధికారిగా కే బుచ్చయ్య లతోపాటు 16 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కరీంనగర్ టు డిపో నుండి ఐఎన్‌టియుసికి చెందిన జె.శ్రీనివాస్, సిహెచ్. శ్రీనివాసులు ఎంప్లాయిస్ యూనియన్ లో చేరినట్లు రీజనల్ కార్యదర్శి కొంరయ్య తెలిపారు.



లలిత కళా సమితి స్థలం కోసం కళాకారుల పోరుబాట

సమస్య పరిష్కరించకుంటే 500 మందితో ధూంధాం నిర్వహిస్తామని హెచ్చరిక

ప్రజాపక్షం/మెట్‌పల్లి : మెట్‌పల్లి పట్టణంలోని పాత శాస్త్రి చౌరస్తాలో ఉన్న లలిత కళా నమితి సంస్థ స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ కళాకారులు చేపట్టిన మూడు రోజుల రిలే దీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి.లలిత కళా సమితి,మెట్‌పల్లి పాత తాలూకా ప్రాంత కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ దీక్షలు నిర్వహిస్తున్నారు. కొందరు నాయకుల అండదండలతో సంస్థ స్థలం ఆక్రమణకు గురైందని,సంస్థకు చట్టబద్ధమైన హక్కులు ఉన్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని కళానమితి ప్రతినిధులు ఆరోపించారు.సంస్థ స్థలాన్ని కాపాడుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో 500 మంది కళాకారులతో శాస్త్రి చౌరస్తాలో భారీ ధూంధాం కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. రిలే దీక్షలకు బీఆర్ఎస్, టీఆర్ఎస్ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. కళాకారులు ఆట, పాట, మాటలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లలిత కళా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్, జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి,టీఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సుఖేందర్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు లింగంపల్లి సంజీవ్, అధికార ప్రతినిధి మీనా సుఖేందర్,ప్రీతి, కళాసమితి ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య,జాయింట్ సెక్రటరీ డీఎల్ఎన్ వర్మ,అనంతం తదితరులు పాల్గొన్నారు.వివిధ కళా బృందాల కళాకారులు,కళాభిమానులు దీక్షకు మద్దతు తెలిపారు.



ఉద్యోగుల హక్కుల సాధనకు ఒయు జెఎసి ర్యాలీకి మద్దతు

ప్రజాపక్షం / కరీంనగర్ రూరల్ : ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చిన ర్యాలీకి శాతవాహన విశ్వ విద్యాలయ నాన్‌టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా శాతవాహన విశ్వవిద్యాలయ పరిపాలనజెఎసిచేపట్టిన ఉద్యమానికి తమ సంఘాల తరపున పూరి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు వై.కిషోర్, అధ్యక్షుడు ఆర్.భీమయ్య, ఉపాధ్యక్షుడు సిహెచ్ నరసయ్యతోపాటు సంఘం సభ్యులు రమేశ్, సాయి, శ్రీకాంత్, సంతోష్ కుమార్, యోజన లచ్చయ్య, నూరుద్దీన్, ఫాసిద్దీన్ తదితరులు పాల్గొన్నారు. టైమ్ స్కేల్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నాకు తమ సంఘీభావం తెలిపారు.

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.3.5 లక్షల పరికరాల వితరణ

ప్రజాపక్షం/కరీంనగర్: తమ తల్లిదండ్రులు సత్తమ్మ – అంజయ్యల జ్ఞాపకార్థం రూ.3.5 లక్షల విలువైన ఉపకరణాలకు అందజేసేందుకు ముందుకు వచ్చిన కరీంనగర్ ఆర్ కె ఆగ్రోస్ అధినేత మియాపురం నాగరాజు, రామకృష్ణలను ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభినందించారు. తల్లిదండ్రుల పేరిట సమాజానికి ఉపయోగపడే సేవాకార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని ఆయన అన్నారు. బుధవారం నాగరాజు సోదరులు మంత్రి నివాసంలో ఆయనను కలిసి తమ సేవా కార్యక్రమాల గురించి వివరించారు. కరీంనగర్ జిల్లా కొండయ్య పల్లి గ్రామపంచాయతీకి రూ.1.5 లక్షల విలువైన పారిశుద్ధ్య పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. మంథని నియోజకవర్గం ముత్తారం కస్తూర్బా బాలికల వసతి గృహానికి రూ.2 లక్షల విలువైన ఆటోమేటిక్ చపాతీల తయారీ యంత్రాన్ని బహూకరించనున్నట్లు వారు వెల్లడించారు. ఈ యంత్రం ద్వారా గంటకు 500 చపాతీలను తయారు చేయవచ్చు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ స్టేట్ అసిస్టెంట్ డైరెక్టర్ బర్ల రాజు, అడవి శ్రీరాంపూర్ ఉప సర్పంచ్ అనవేన హరిత తిరుపతిలు పాల్గొన్నారు.

కార్పొరేషన్ అవినీతిపై బండి సంజయ్ చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ : కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న అవినీతిపై స్వంత పార్టీ కార్పొరేటర్లనే హెచ్చరిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ అవినీతికి పాల్పడిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుడు వైద్యుల అంజన్ కుమార్ డిమాండ్ చేశారు. కేవలం హెచ్చరికలతో సరిపెట్టకుండా అవినీతిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. కార్పొరేషన్ అభివృద్ధికి కేంద్ర నిధులే తీసుకొచ్చామని బండి సంజయ్ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని యూఐడిఎఫ్ నిధుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వమే ప్రధాన బాధ్యత తీసుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ అభివృద్ధిపై సానుకూలంగా ఉన్నారని తెలిపారు. గత పాలకవర్గంలో జరిగిన అవినీతిపై ప్రస్తుత పాలకవర్గం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రస్తుత పాలకవర్గం కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి వినతిపత్రం అందజేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మల్లిఖార్జున రాజేందర్, గంట శ్రీనివాస్, కాంతల జగన్ రెడ్డి, చారకొండ బుచ్చిరెడ్డి, సరిల్ల ప్రసాద్, పడిశెట్టి భూమయ్య, కల్లెపల్లి బాలరాజు, కంకణాల అనిల్, ఇమ్రాన్, పత్రం శ్రీకాంత్, పహాడ్ పెంట శేఖర్ పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా కల్యాణలక్ష్మి : కల్వకుంట్ల సంజయ్

ప్రజాపక్షం/మెట్‌పల్లి : మెట్‌పల్లి పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మెట్‌పల్లి పట్టణ,మండల పరిధికి చెందిన 82 మంది లబ్ధిదారులకు రూ.82,09,512 విలువైన కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు.పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహాలకు ఈ పథకాలు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి తహసీల్దార్,ఎంపీడీవో మహేందర్ రెడ్డి,మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,వివిధ శాఖల అధికారులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు, పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన బలోపేతమే లక్ష్యంగా ముందుకు

ప్రజాపక్షం/పెద్దపల్లి : క్షేత్రస్థాయిలో తెలంగాణ రక్షణ సేన పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడంతో పాటు బడుగు,బలహీన వర్గాల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పార్టీ బిసిసెల్ కమిటీలను నియమించాం అని తెలంగాణ రక్షణసేన (టిఆర్ఎస్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షురా లు శిరవేణి స్వప్న,నియోజకవర్గ అధ్యక్షుడు సలేంద్ర కొమురయ్య స్పష్టం చేశారు.టిఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా,నియోజకవర్గ ,మండల స్థాయి నూతన కమిటీలను స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు శిరవేణి స్వప్న,పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు సలేంద్ర కొమురయ్య అధికారికంగా ప్రకటించారు. క్షేత్రస్థాయిలో సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ, ప్రజల సమస్యలపై నిరంతరం గళమెత్తే సమర్థులైన నాయకులకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు వారు వెల్లడించారు. ఈ నియామకాల్లో భాగంగా జిల్లా బిసి సెల్ అధ్యక్షుడిగా ఉస్తెం శ్రీనివాస్,జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడిగా భోగాని శంకర్ గౌడ్,పెద్దపల్లి నియోజకవర్గ స్పోర్ట్స్ వింగ్ అధ్యక్షురాలిగా దాడి స్రవంతి బాధ్యతలు స్వీకరించారు. మండల స్థాయి కమిటీల్లో భాగంగా పెద్దపల్లి రూరల్ అధ్యక్షుడిగా ఉప్పు ఘట్టేష్, ప్రధాన కార్యదర్శిగా ఎంచెల్ల స్వామి నియమితులు కాగా, సుల్తానాబాద్ రూరల్ అధ్యక్షుడిగా మల్యాల కరుణాకర్,ప్రధాన కార్యదర్శిగా పోసాని కృష్ణలకు బాధ్యతలు అప్పగించారు.అనంతరం జిల్లా అధ్యక్షురాలు శిరవేణి



స్వప్న,నియోజకవర్గ అధ్యక్షుడు సలేంద్ర కొమురయ్య మాట్లాడుతూ వెనుకబడిన, బడుగు,బలహీన వర్గాల హక్కుల సాధన కోసం నూ తన కమిటీల ప్రతినిధులు సైనికుల్లా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రాబోయే రో జుల్లో పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ రక్షణ సేనను తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని నాయకులు స్పష్టం చే శారు.తమపై సంపూర్ణ విశ్వాసంతో గురుతర బాధ్యత లు అప్పగించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితకు నూతనబిసిసెల్ జిల్లా అధ్యక్షుడు ఉస్తెం శ్రీనివాస్, కమిటీల బాధ్యులు కృతజ్ఞతలు తెలుపగా, కొత్తగా ఎన్నికైన వారికి స్థానిక నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

దేవాలయాల నిర్మాణానికి రూ.2.7కోట్ల నిధుల మంజూరు

ప్రజాపక్షం/ఖైంసా : నియోజకవర్గంలోని దేవాలయాల నిర్మాణానికి ప్రభుత్వం రెండు కోట్ల 7 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ టెక్నికల్ సాంక్షన్ ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ తెలియజేశారు.కామోల్ గ్రామంలోని సీతారామచంద్రస్వామి దేవాలయ కళ్యాణ మండప నిర్మాణానికి 50 లక్షల రూపాయలు,లోకేశ్వరం మండలంలోని పంచగుడి గ్రామంలో వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణానికి 35 లక్షల రూపాయలు,అబ్దుల్లాపూర్ గ్రామంలో ముత్యాలమ్మ మహాలక్ష్మి ఆలయాల నిర్మాణాలకు 50 లక్షల రూపాయల నిధులు, లక్ష్మి నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి 22 లక్షల రూపాయల నిధులు, నరసాపూర్ మండలంలోని తురాటి శివాలయానికి 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ టెక్నికల్ అనుమతి ఇచ్చిందన్నారు. ఆలయాల కమిటీలు మ్యాచింగ్ గ్రాంట్ ను చెల్లిస్తే, ప్రభుత్వం టెండర్ ప్రక్రియ ప్రారంభిస్తుందన్నారు.ఆలయాల నిర్మాణానికి టెక్నికల్ గా అనుమతి ఇస్తూ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,జిల్లా ఇన్‌చార్జి మంత్రికి కృతజ్ఞతలు చెప్పారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపిడిఒ



ప్రజాపక్షం/ఖానాపూర్: ఖానాపూర్ మండలంలోని బాబాపూర్ (ఆర్) గ్రామపంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎంపిడిఒ రాధా రాథోడ్ పరిశీలించారు. గ్రామంలో నిర్మిస్తున్న విఒ భవనం, అంగన్వాడీ భవనం,సామూహిక ఇంకుడు గుంత నిర్మాణ పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించి,పనుల నాణ్యత,పురోగతిపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం గ్రామ పాఠశాలను సందర్శించారు.పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ కిచెన్ గార్డెన్ ను పరిశీలించారు.గార్డెన్ లో పండించిన కూరగాయలను మధ్యాహ్న భోజనంలో పండి విద్యార్థులకు నాణ్యమైన కూరగాయలను అందిస్తున్నందుకు ఉపాధ్యాయులను, సర్పంచ్ మైస రాజేష్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెగా వాట్ సోలార్ ప్లాంట్ గ్రిడ్‌కు అనుసంధానం

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి జిల్లాలో సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక మెగావాట్ సామర్థ్యం గల సోలార్ ప్లాంట్‌ను విద్యుత్ గ్రిడ్‌కు విజయవంతంగా అనుసంధానం చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. రాష్ట్రంలోనే సహకార సంఘాల ఆధ్వర్యంలో నాలుగు సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసిన జిల్లాగా పెద్దపల్లి గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. బుధవారం పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలోని ట్రాన్స్‌కో కార్యాలయం, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఒక మెగావాట్ సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ సింక్రనైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సహకార సంఘాల ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో ఒక్కొక్కటి ఒక మెగావాట్ సామర్థ్యంతో మొత్తం నాలుగు సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సోలార్ ప్లాంట్ల ఏర్పాటు విజయవంతం కావడంలో సంబంధిత శాఖల అధికారులు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఎసిఎస్), సిబ్బంది చేసిన సమష్టి కృషి ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఒక మెగావాట్ సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ సింక్రనైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, ఇకపై ప్రతి రోజూ విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, ట్రాన్స్‌కో ఎస్.ఈ. గంగాధర్,రెడ్ కోడి.యం.మనోహర్,టిజిఎన్‌పిడిసిఎల్ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

వెలుగులు నింపిన సత్యం పవర్ సిస్టమ్స్

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల సంభవించిన తుఫాను కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణలో సత్యం పవర్ సిస్టమ్స్ సంస్థ విశేష సేవలందించింది.సంస్థ చైర్మన్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో సుమారు 35 మంది నైపుణ్యం కలిగిన విద్యుత్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను కోనసీమ జిల్లా అమలాపురం ప్రాంతానికి తరలించి,విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టారు.విద్యుత్ స్తంభాల ఏర్పాటు కోసం ఆగర్ మిషన్లు, బొలెరో వాహనాలు, అవసరమైన ఆధునిక సాంకేతిక పరికరాలతో బృందాలు రంగంలోకి దిగి, గత వారం రోజులుగా నగరం సబ్‌స్టేషన్ పరిధిలో దెబ్బతిన్న 33 కెవి ఇన్‌కమింగ్ లైన్లు,11 కెవిఅవుటోగోయింగ్ లైన్లను మరమ్మతు చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించాయి.అలాగే పొదలాడ, మామిడికుదురు,తాటిపాక,పెద్దపట్నం లంక తదితర గ్రామాల్లో తుఫాను ధాటికి దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల తొలగింపు,కొత్త స్తంభాల ఏర్పాటు, లైన్ల మరమ్మతులు,విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను వేగంగా పూర్తి చేశారు.ఈ కార్యక్రమాలన్నింటినీ చైర్మన్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, కార్మికులతో కలిసి ప్రత్యక్షంగా పాల్గొని పనులు సత్వరంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు విద్యుత్ సేవలు త్వరగా అందించేందుకు సమయం,శ్రమను లెక్కచేయకుండా పనిచేసిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ చొరవను స్థానిక విద్యుత్ శాఖ అధికారులు ప్రశంసించారు.సత్యం పవర్ సిస్టమ్స్ సిబ్బంది సమయపాలన, పనితీరు, సమన్వయాన్ని అభినందించారు.ఈ సందర్భంగా చైర్మన్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు విద్యుత్ సేవలు అంతరాయం లేకుండా అందించేందుకు అవసరమైన సమయంలో తమ సంస్థ తరఫున సిబ్బంది, యంత్రాలు, వాహనాలు,సాంకేతిక పరికరాలను అందుబాటులో ఉంచడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.

తిరుపతిలో వెలమ భవన్ నిర్మాణం

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : తిరుపతిలో ఆలిండియా వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.50 కోట్ల వ్యయంతో పద్మనాయక వెలమ భవన్ నిర్మిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. త్వరలో నిర్వహించనున్న భూమిపూజ మహోత్సవానికి నిర్మల్ జిల్లా వెలమ సంఘం సభ్యులను ఆహ్వానించేందుకు బుధవారం వారు నిర్మల్‌కు వచ్చారు.ఈ సందర్భంగా స్థానిక వెలమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో భవన నిర్మాణ విశేషాలను వివరించారు.తిరుపతిలో ఏపీ ప్రభుత్వం కేటాయించిన ఎకరం స్థలానికి రూ.2.5 కోట్లు చెల్లించగా,దాత కేవీపీ రామచంద్రరావు ఈ మొత్తాన్ని సమకూర్చినట్లు వెల్లడించారు. దాతల విరాళాలతో నిర్మిస్తున్న ఈ భవనం సుమారు 8 అంతస్తులు, 150 గదులతో రూపుదిద్దుకుంటోందన్నారు. సాధారణ భక్తులు, వీఐపీలకు వసతితోపాటు వివాహాల నిర్వహణకు బ్యాంకెట్ హాళ్లు,ధర్మశాలలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. గదుల ద్వారా వచ్చే ఆదాయంతో పేద వెలమ విద్యార్థులకు ఏటా రూ.కోటి వరకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నామని, భవిష్యత్తులో ఈ మొత్తాన్ని రూ.2 నుంచి 3 కోట్లకు పెంచే యోచన ఉందన్నారు.అలాగే శ్రీశైలంలోనూ రూ.4.5 కోట్లతో దాతల సహకారంతో భవనం నిర్మించామని, యాదాద్రిలో 30 గుంటల స్థలంలో మరో భవన నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.సంఘం అధ్యక్షుడు పాపారావు కృషితో ఈ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వెలమ సంఘం ప్రతినిధులు తాండ్ర శ్రీనివాసరావు, వి.దామోదర్‌రావు, జి. భాస్కరరావు, జి.శ్రీనివాసరావు, సీహెచ్.సంజీవరావు, వై. ప్రతాప్‌రావు,తదితరులు పాల్గొన్నారు.నిర్మల్ జిల్లా వెలమ సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు శ్రీధర్‌రావు,తిరుమలరావు ప్రతినిధులను శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా వెలమ సంఘం బాధ్యులు విట్టల్ రావు, ప్రజ్యోత్ రావు, మురళీధర్ రావు, రామచందర్ రావు,ప్రవీణ్ రావు,సుశీల్ కుమార్,నవీన్ రావ్ లతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



నేడు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి క్రయవిక్రయాలు బంద్

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : వాతావరణ శాఖ సూచనల మేరకు జిల్లాలో నేడు,రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, అలాగే పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో నేడు రైతులు తీసుకువచ్చిన పత్తికి సంబంధించిన కాంటాలు నిర్వహించవలసి ఉన్నందున,మార్కెట్ యార్డులోని ఆడ్తిదారులు మరియు పత్తి కొనుగోలుదారుల విజ్ఞప్తి మేరకు గురువారం రోజున పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి క్రయవిక్రయాలు నిలిపివేయబడుతున్నాయనీ,పత్తి రైతులందరూ ఈ విషయాన్ని గమనించి,నేడు పత్తిని పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డుకు తీసుకురావద్దని జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి సూచించారు.రైతులందరూ ఈ విషయాన్ని గమనించి మార్కెట్ కమిటీకి సహకరించగలరని కోరారు.

ఐదు రోజుల పాటు వైభవంగా కన్యకా పరమేశ్వరి పూజలు

ప్రజాపక్షం/పెంబి : మండలంలోని పెంబి,మందపల్లి,రాజురా గ్రామాలకు చెందిన వైశ్య సోదర సోదరీమణులందరూ కలిసి తమ కులదైవం, ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి పీఠానికి ఘనంగా స్వాగతం పలికి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ప్రతిరోజూ అమ్మవారికి అభిషేకాలు,అర్చనలు,ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం పెంబి మండలానికి చెందిన శ్రీ ఆమెడా శంకర్ నివాసంలో ఐదు రోజుల పాటు వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పెంబి,మందపల్లి,రాజురా గ్రామాలకు చెందిన వైశ్య సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

ఉపాధ్యాయులకు టెట్ మాక్ టెస్ట్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లాలో ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టిజిటెట్ కంప్యూటర్ ఆధారిత పరీక్షా విధానంపై అవగాహన కల్పించేందుకు జిల్లా విద్యాశాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. టిజిటెట్ ఇన్‌సర్వీస్ టీచర్స్–2026II పరీక్షకు దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయుల కోసం నవంబర్ 5 నుంచి 10వ తేదీ వరకు మాక్ టెస్ట్ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి. భోజన్న తెలిపారు.జిల్లాలో ఐదు కేంద్రాలను మాక్ టెస్ట్ కోసం ఎంపిక చేశారు. కడం జెడ్పీహెచ్ఎస్,లక్ష్మణ్ చందా జెడ్పిహెచ్ఎస్, జుమ్మారాతోపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల,కుంటాల తెలంగాణ ఆదర్శ పాఠశాల,బాసర జెడ్పీహెచ్ఎస్‌లలో ఈ పరీక్షా ప్రాక్టీస్ అందుబాటులో ఉంటుంది.ఉపాధ్యాయులు తమకు అనుకూలమైన కేంద్రాల్లో ఏదో ఒకదాన్ని సందర్శించి మాక్ టెస్ట్ రాసుకోవచ్చని సూచించారు. తెలంగాణ పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఈ మాక్ టెస్ట్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షా విధానంపై పూర్తి అవగాహన పొందడంతో పాటు కంప్యూటర్ వినియోగంలో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసుకోవడానికి, అసలు పరీక్షకు ముందే తగినంత సాధన చేయడానికి ఈ అవకాశం ఉపయోగపడుతుందన్నారు. అయితే మాక్ టెస్ట్‌కు హాజరయ్యే ఉపాధ్యాయులకు ఎలాంటి అధికారిక విధుల సౌకర్యం (ఒడి) కల్పించబడదని స్పష్టం చేశారు. ఎంపిక చేసిన కేంద్రాల్లో అందుబాటులో ఉన్న కంప్యూటర్, అంతర్జాల సౌకర్యాలను వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఉపాధ్యాయులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని టిజిటెట్ పరీక్షకు ముందస్తు ప్రాక్టీస్ పొందాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి. భోజన్న కోరారు.

మహిళా పారిశ్రామికవేత్తల తయారీకి ఎపిఎంలు, సిసిలకు ప్రత్యేక శిక్షణ

ప్రజాపక్షం /దిలావర్ పూర్ : మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధిస్తూ పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూక్ష్మ హార శుద్ధి పరిశ్రమల క్రమబదీకరణ పథకంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చైతన్య మండల సమాఖ్య భవనంలో నిర్వహించిన ఈ ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఎపిఎంలు,సిసిలకు పథకం అమలు విధానం, రుణాల మంజూరు ప్రక్రియ,డిపిఆర్‌ల తయారీపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను చిన్న తరహా పరిశ్రమల స్థాపన వైపు ప్రోత్సహించాలని,వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి,ఏపీఎం చరణ్‌దాస్,డీపీఎం సుధాకర్,టెక్నికల్ పర్సన్ నవీన్,బ్యాంకు ఎల్‌డీఎం,బ్యాంకు మేనేజర్లు,డీపీఎంలు, ఏపీఎంలు,సీసీలు పాల్గొన్నారు.

పెండింగ్ సిఎంఆర్ బియ్యం సరఫరాను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : రబీ 202425 సీజన్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్డ్ రైస్ బియ్యం సరఫరాను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను, రైస్ మిల్లర్లను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్రస్థాయి విజిలెన్స్ అధికారితో కలిసి సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పెండింగ్ సీఎంఆర్ బియ్యం డెలివరీపై సమీక్ష సమావేశం నిర్వహించారు.మిల్లుల వారీగా పెండింగ్‌లో ఉన్న అక్‌ల వివరాలు, బియ్యం సరఫరా పురోగతి, గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు.జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూరబీ 202425 సీజన్‌కు సంబంధించి జిల్లాలో ఇంకా 2,564 ఏసికే ల సీఎంఆర్ డెలివరీ పెండింగ్‌లో ఉందని తెలిపారు. పెండింగ్ బియ్యం సరఫరాకు ప్రభుత్వం నవంబర్ 29, 2026 వరకు గడువు పొడిగించిందని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న 24 రోజుల వ్యవధిలో పెండింగ్ బియ్యం సరఫరా పూర్తి



చేసేలా ప్రతి మిల్లు తమకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ఆ స్థాయిలో సరఫరా చేయడం కొంత కష్టంగా ఉన్నప్పటికీ,అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ సరఫరా వేగాన్ని పెంచాలని స్పష్టం చేశారు.పెండింగ్ బకాయిల పరిష్కారానికి సహకారందిచ్‌పల్లి పరిధిలోని 12 మిల్లులతో పాటు ఇతర మిల్లులకు పెండింగ్ బియ్యం సరఫరా, సంబంధిత బకాయిల క్లియరెన్స్‌లో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. మిల్లుల సమస్యలను పరిశీలించి,పెండింగ్ బకాయిల పరిష్కారానికి అవసరమైన సహకారం అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.ప్రతి రైస్ మిల్లర్ సీఎంఆర్ బియ్యం సరఫరాను అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని, గడువులోగా పెండింగ్ మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.నిర్దేశించిన గడువును ప్రతి మిల్లర్ తప్పని సరిగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నవంబర్ 29, 2026లోగా పెండింగ్ సీఎంఆర్ బియ్యం సరఫరా పూర్తి చేయాలని, నవంబర్ 30 నాటికి కూడా బియ్యం సరఫరా చేయని మిల్లులను డిఫాల్ట్ మిల్లులుగా పరిగణిస్తామని హెచ్చరించారు. గడువు పొడిగించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అన్ని మిల్లర్లు తమ పెండింగ్ బియ్యం సరఫరా లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రసూనాంబ, డిఎస్పో జితేందర్ రెడ్డి, డిఏం సివిల్ సప్లై జితేంద్ర ప్రసాద్, రాష్ట్రస్థాయి విజిలెన్స్ అధికారి,సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

పోషణ బాధ్యత విస్మరించిన కుమారుడు..గిఫ్ట్‌డీడ్ రద్దు

ప్రజాపక్షం/మల్యాల : వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యతను విస్మరించడంతో కుమారుడి పేరిట గతంలో చేసిన రిజిస్ట్రేషన్‌ను అధికారులు రద్దు చేశారు. వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ, సంక్షేమ చట్టం ప్రకారం జగిత్యాల జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈ చర్య తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే...జగిత్యాల జిల్లా మల్యాల గ్రామానికి చెందిన గుమ్లాపురి మల్లేశం తన కుమారుడు నరేష్ పేరిట 2016లో మల్యాల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం లో భూమిని గిఫ్ట్‌డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేశారు.అయితే భూమి నిబహుమతిగా పొందిన అనంతరం తండ్రి పోషణ, సంరక్షణ బాధ్యతలను కుమారుడు విస్మరించడంతో మల్లేశం అధికారులను ఆశ్రయించారు.ఈ వ్యవహారాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ గిఫ్ట్‌డీడ్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మల్యాల శివారు పరిధిలోని సర్వే సంబర్లు 159/2, 160లో ఉన్న వ్యవసాయ భూమి కి సంబంధించి ఈ నిర్ణయం తీసుకున్నారు.తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవనే విషయాన్ని ఘటన గుర్తుచేస్తోంది.

పంటల సాగుపై రైతులకు అవగాహన

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ఆత్మకూరు గ్రామంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు బుధవారం రైతులకు పంటల మార్పిడిపై అవగాహన సదస్సు నిర్వహించారు.మండల వ్యవసాయ అధికారి కరుణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులకు అరుతడి పంటల సాగు ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బొట్ల కరుణ మాట్లాడుతూ రైతులు పంటల సాగులో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటిస్తూ భూసారాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే మొక్కజొన్న, పెసర,మినుము,వేరుశనగ,నువ్వులు,కూరగాయల పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. పంటల మార్పిడి ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతోపాటు వాతావరణ పరిస్థితుల కు అనుగుణంగా అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకొని వ్యవసాయం చేపట్టాల ని కోరారు. కార్యక్రమంలో ధరణి,ప్రజాప్రతినిధులు,రైతులు,పాల్గొన్నారు.

ఆర్కిటెక్ట్‌లతో ఉత్కర్ష్ ఉత్సవ్

ప్రజాపక్షం/జగిత్యాల : నిర్మాణ రంగంలో నాణ్యతా ప్రమాణాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక నిర్మాణ పద్ధతులపై ఇంజినీర్లు,ఆర్కిటెక్ట్‌లకు అవగాహన కల్పించే లక్ష్యంతో అదానీ సిమెంట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం జగిత్యాల పట్టణంలో ఉత్కర్ష్ ఉత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.జగిత్యాల,మంచిర్యాల జిల్లాలకు చెందిన పలువురు ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌లు పాల్గొని నిర్మాణ రంగంలో తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా కంపెనీ క్లస్టర్ హెడ్ (టెక్నికల్ సర్వీసెస్) ప్రదీప్ బారేంగే,రీజినల్ టెక్నికల్ సర్వీసెస్ హెడ్‌లు కృష్ణమూర్తి,ఏడుకొండలు,ఉమాకాంత్,రీజినల్ సేల్స్ మేనేజర్ అవినాష్ పాల్గొని నిర్మాణ రంగంలో నాణ్యమైన సిమెంట్ వినియోగం,సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు.ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌ల మధ్య పరస్పర సంబంధాల బలోపేతానికి ఈ కార్యక్రమం వేదికగా నిలిచింది.

అదనంగా రెండు శాతం రిజర్వేషన్ కేటాయించాలి

ప్రజాపక్షం/రాయికల్ : రాయికల్ అంబెడ్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ అరుణ్ కుమార్ కు బుధవారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2025 ఏప్రిల్ 14న అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ను తిరస్కరించి ఎస్సి వర్గీకరణ చట్టాన్ని తీసుకొచ్చారని,ఈ చట్టం వలన మాలలకు ఒక రోస్టర్ పాయింట్ లేకుండా పోయిందని ప్రస్తుతం రోస్టర్ విధానం వలన మాలలు విద్యా, ఉద్యోగాలతో పాటు ప్రమోషన్లు కోల్పోతున్నారు.కానీ తెలంగాణ జనాభాలో మూడవ స్థానంలో ఉన్న మాలలకు జనాభా దామాషా ప్రకారం ఒక కుంటి సాకుతో ముడిపెట్టి 5 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టారు,మాలలను సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా అనచివేయడానికి కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి జనాభా దామాషా అనే కుంటిసాకుతో కుట్రపూరితంగా వర్గీకరణ చట్టాన్ని తీసుకొచ్చి మాలలకు రిజర్వేషన్లు లేకుండా చేశారని మేము భావిస్తున్నాము.దీనివలన మాలలు రిజర్వేషన్లు కోల్పోతున్నారని తక్షణమే ప్రభుత్వం అదనంగా మరో రెండు శాతం పెంచి రోస్టర్ పాయింట్ లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెంగలి గంగాధర్ ,పుర్రె శ్రీనివాస్, శ్రీనివాస్, ప్రసాద్, గంగరాజం, రవి, రాజేందర్,స్వామి, కళ్యాణ్, పాల్గొన్నారు

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

ప్రజాపక్షం/మల్లాపూర్ : మండలంలోని గుండంపల్లి గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ ఎంపీపీఎస్ పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని గ్రామ సర్పంచ్ డప్పుల పద్మ నరసయ్య పరిశీలించారు.ఈ మెరకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని,విద్యార్థులు బాగా చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కవిత జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు చంద్ర ప్రకాష్, ఎంపిపి ఎస్ హెడ్మాస్టర్ లక్కిడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ఉన్నారు.

చిన్న ప్రీమియం.. కొండంత భరోసా..



ప్రజాపక్షం/ధర్మపురి : చిన్న మొత్తంలో ప్రీమియం చెల్లించి పెద్ద ఆర్థిక భరోసా పొందవచ్చని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ వంశీకృష్ణ అన్నారు. ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో ఇటీవల మరణించిన ఇద్దరు ఖాతాదారుల కుటుంబాలకు బుధవారం ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాల ద్వారా మొత్తం రూ.6 లక్షల పరిహారాన్ని అందజేశారు.గ్రామానికి చెందిన కోల శంకర్ కుటుంబానికి రూ.4 లక్షలు, బాతిని లక్ష్మి కుటుంబానికి రూ.2 లక్షల బీమా పరిహారాన్ని వారి నామినీలకు చెక్కుల రూపంలో అందించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ వంశీకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ రాణా ప్రతాప్, గ్రామ సర్పంచ్ బాలగౌడ్, పంచాయతీ కార్యదర్శి నరేష్, బుగ్గారం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బీమా పథకాలలో చేరి తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో బీమా, పొదుపు, బ్యాంకింగ్ సేవలపై అవగాహన పెంపొందించేందుకు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కృషి చేస్తోందని తెలిపారు.

రైతులకు అండగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : రైతులకు అండగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తహసిల్దార్ బిఎస్ఎస్ వరప్రసాద్ ఎంపీడీవో సిహెచ్ గణేష్ లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో, మండలంలోని అమ్మక్కపేట గ్రామంలో బుధవారం ఇబ్రహీంపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని తహసీల్దార్ బీఎస్ఎస్ వరప్రసాద్, ఎంపీడీవో సీహెచ్ గణేష్‌లు సింగిల్ విండో చైర్మన్ జిల్లాల పవన్, సర్పంచులు బద్దం గోపి,కాశిరెడ్డి భాస్కర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని,నిబంధనల ప్రకారం ధాన్యాన్ని విక్ర



యించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి 2461 బి గ్రేడ్ రకానికి 2441మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏవో రాజ్‌కుమార్,సహకార అడాప్షన్ ఆఫీసర్ ఎండీ నిజాముద్దీన్, ఉప సర్పంచ్ సురేష్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి సురేందర్, సింగిల్ విండో సీఈవో మంత్రి సతీష్ కుమార్,ఏఈఓ వినోద్, సింగిల్ విండో డైరెక్టర్లు,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

నేరాలు పునరావృతం కాకుండా మెరుగైన సేవలందించాలి



ప్రజాపక్షం/మల్లాపూర్ : గ్రామాలలో పాత నేరస్తుల పట్ల ప్రత్యేక దృష్టిసారించి నేరాలు పునరావృతంకాకుండా, పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవహిస్తూ మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మల్లాపూర్ పోలీసులకు సూచించారు.ఈ మేరకు బుధవారం మల్లాపూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ లోని కేసుల నమోదు,పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి వివరాలపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్లోని రికార్డులను డైరీలు రిజిస్టర్లను పరిశీలించి సిబ్బంది విధుల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో ముఖ్యమని,స్టేషన్ పరిధిలోని రాత్రి గస్తీ చేపడుతూ నేరాల నియంత్రణ చేపట్టాలని రౌడీషీటర్ల పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిగా ఉంచాలని, ఫిర్యాదులకు వేగంగా స్పంది స్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్సై అనిల్,సిబ్బందికి సూచించారు.గంజాయి డ్రగ్స్ నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి ఉంచాలని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల పట్ల విద్య, వ్యాపార సంస్థల్లో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు.మైనర్ల వాహనాల వినియోగం, మాడిఫైడ్ చేసిన సైలెన్సర్ వాహనాల పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఎస్ సిఐ సురేష్, ఎస్సై అనిల్, సిబ్బంది ఉన్నారు.

జంగం విజయ్ మృతి జర్నలిస్టు లోకానికి తీరని లోటు

ఆత్మీయ సభ్యుడికి టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఘన నివాళి

ప్రజాపక్షం/మెట్‌పల్లి : తోటి జర్నలిస్టు జంగం విజయ్ మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటని టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బూరం సంజీవ్,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ అన్నారు. ఐజేయు సభ్యుడిగా జర్నలిస్టు వృత్తిలో కొనసాగిన విజయ్ మృతి పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రగాఢ సంతాపం తెలిపారు.సమాజానికి సమాచారాన్ని అందిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించే జర్నలిస్టు సమాజంలో ఒక ఆత్మీయ సభ్యుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. విజయ్ మృతి ఆయన కుటుంబ సభ్యులతో పాటు తోటి జర్నలిస్టులకు తీరని లోటని పేర్కొన్నారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ తరపున మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సంతాప కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆఫ్రోజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాశెట్టి హరీష్,సాజిద్ పాషా, గౌరవ సలహాదారు దాసం కిషన్, కోశాధికారి మక్సూద్, సంయుక్త కార్యదర్శి పింజరి శివకుమార్,పుండ్ర శశికాంత్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి ఎండీ సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్,కుర్ర రాజేందర్,యానం రాకేష్,రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, ముత్యాల రమేష్,బొల్లం రాజు, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్,సభ్యులు ఆదిల్ పాషా, రమణ, శశికుమార్, ప్రవీణ్, సమీర్ అలీ,తెలుకంటి గంగాధర్, చిన్నా,అజ్మీరా గంగాధర్,రమేష్, మహేష్, పాల్గొన్నారు.



జోరుగా అక్రమ మట్టి దందా..

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామ శివారు నుంచి మట్టి అక్రమ రవాణా జోరుగా సాగుతోంది.ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, కొందరు మట్టి మాఫియాగా ఏర్పడి యథేచ్ఛగా ప్రభుత్వ సంపదను కొల్లగొడుతున్నారు.తహశీల్దార్ కార్యాలయానికి కేవలం 3 కిలోమీటర్ల సమీపంలోనే ఇంత పెద్ద ఎత్తున అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ, రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంపై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సాకు ఇందిరమ్మ ఇండ్లు.. దందా మరొకటి! అటవీ ప్రాంతం నుండి తరలిస్తున్న మట్టిపై ఎవరైనా ప్రశ్నిస్తే.. "ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం తరలిస్తున్నాం" అంటూ సదరు రవాణాదారులు అధికారుల వద్ద బుకాయిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పథకం పేరు చెప్పి క్షేత్రస్థాయిలో మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు, ఇతర వాణిజ్య అవసరాలకు మట్టిని అక్రమంగా తరలిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు కూడా ఈ సాకును ఆసరాగా చేసుకుని,అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.కళ్ల ముందే ఇంత పెద్ద ఎత్తున మట్టి మాఫియా దందా సాగిస్తున్నా, కట్టడి చేయాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి,అడవి శ్రీరాంపూర్ శివారులో జరుగుతున్న అక్రమ మట్టి రవాణాను అడ్డుకోవాలని,ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.కాగా ఇదే విషయంపై ముత్తారం తాసిల్దార్ ఆంజనేయులును చరవాణి ద్వారా వివరణ కోరేందుకు ప్రయత్నించగా వారి ఫోను అందుబాటులోకి రాలేదు.



పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మధు

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు బుధవారం పలువురి కుటుంబాలను పరామర్శించారు. ఓడేడు గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు దాసరి భాగ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,వారి కుటుంబ సభ్యులను పుట్ట మధు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అలాగే, రోడ్డు ప్రమాదంలో గాయపడిన సాక్షి దినపత్రిక ముత్తారం విలేకరి ఏలువాక కుమార్ ను పరామర్శించి,ప్రమాదం జరిగిన తీరు ను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ పరామర్శల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షు డు పోతి పెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపిపి, సర్పంచ్ అత్తె చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపిపి, ముత్తారం సర్పంచ్ సూదాటి రవీందర్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్,మాజీ సర్పంచులు ఇల్లందు అశోక్ గౌడ్,ఒడ్నాల రాజు, సతీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు నరేష్ల రమేష్, అలుపోజు రవీందర్, షేర్ స్వామి, బొమ్మిడి మల్లేష్,కందుల రాజు, దాసరి దామోదర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

25 ఏళ్ల కల సాకారం

ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : 25 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సిసి రోడ్డు ఎట్టకేలకు నిర్మాణం కావడంతో తమ కల నెరవేరిందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుదీర్ఘ కాలంగా మట్టి రోడ్డు, గుంతలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమవీధికి 5వ వార్డు కౌన్సిలర్ గుజ్జుల చొరవతో సిసి రోడ్డు మంజూరైందని, పనులు పూర్తి య్యాయని స్థానికులు తెలిపారు. వర్షాకాలంలో బురదమయంగా మారి నడవడానికి కూడా వీలు లేకుండా ఉండేదని, పిల్లలు, వృద్ధులు పడిపోయే పరిస్థితి ఉండేదని,ఈ విషయాన్ని కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి మున్సిపల్ కమిషనర్, చైర్మన్ తో మాట్లాడి నిధులు మంజూరు చేయించారని వారు కొనియాడారు.ఎన్నో ఏళ్లుగా ఎవరికి చెప్పినా పట్టించుకోలేదు. కౌన్సిలర్ గుజ్జుల కుమార్ మాత్రం మా సమస్యను సొంత సమస్యగా తీసుకొని పరిష్కరించారు. ఆయనకు మా కాలనీవాసుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు అని కాలనీవాసి ఒకరు తెలిపారు.వార్డు అభివృద్ధే తన లక్ష్యమని కౌన్సిలర్ గుజ్జుల కుమార్ తెలిపారు.



పైలాన్‌ను కూల్చివేయడం దుర్మార్గం



ప్రజాపక్షం/పెద్దపల్లి : లేబర్ కోర్టు ఎదుట ఉన్న పైలాన్‌ను కూల్చివేసిన ఘటనను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనలో రామగుండం ప్రాంతంలో జరిగిన అభివృద్ధికి, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన పైలాన్‌ను కక్షపూరితంగా కూల్చివేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ పాలనలో రామగుండం నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని, కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, ప్రతి గల్లీలో రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు ఏర్పాటు చేశామని చందర్ గుర్తుచేశారు. ప్రజల అవసరాల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన అభివృద్ధి పనులకు సంబంధించిన గుర్తులను తొలగిస్తే భవిష్యత్ తరాలకు ఆ అభివృద్ధి ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. గత పాలనలో జరిగిన అభివృద్ధి ఆనవాళ్లను చెరిపివేయడం ద్వారా ప్రజల జ్ఞాపకాల నుంచి వాటిని తొలగించలేరని అన్నారు. పైలాన్ కూల్చివేత సమయంలో తాము శాంతియుతంగా నిరసన తెలిపి, జెసిబిలను నిలిపివేయాలని కోరినా పోలీసులు పట్టించుకోలేదని చందర్ ఆరోపించారు. పోలీసుల వ్యవహారశైలి ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని,అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే భావన కలిగించేలా పోలీసుల చర్యలు ఉన్నాయని విమర్శించారు.స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్‌తో పాటు సంబంధిత అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడితే ప్రజల నుంచి తగిన ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కూల్చివేసిన పైలాన్‌ను వెంటనే పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర నాయకులు కౌశిక హరి, ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య,కార్పొరేటర్లు,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాన్ని గ్రడప గడపకు అమలు చేస్తా



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రభుత్వ విప్ విజయ రమణారావు,ఆదేశాల మేరకు ఆరవ వార్డులో గడపగడపకు అమలు చేస్తానని,ఆరవ వార్డు కౌన్సిలర్ భాకంసాయికిరణ్ యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు సుభాష్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సీఎం రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి కౌన్సిలర్ సాయికిరణ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై స్మార్ట్ రేషన్ కార్డులను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ సాయి కిరణ్ యాదవ్ మాట్లాడుతూ ఆరవ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులతో నిత్యవసర సరుకులతో పాటు ప్రతి పథకానికి స్మార్ట్ రేషన్ కార్డు ఉపయోగపడుతుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్తున్నారని,ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని సాయికిరణ్ యాదవ్ కొనియాడారు. విజయ రమణారావు సహకారంతో ఆరవ వార్డును సుందరంగా తీర్చిదిద్దుతానని,సమస్యలు లేని వార్డు గా ఆరవ వార్డు ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిపిఓ మహేందర్ రెడ్డి,అంగన్వాడి టీచర్ సరోజన కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాతరి దేవేందర్ కుమార్,ఆరేపల్లి రత్నంతో పాటు వార్డ్ మహిళలు పాల్గొన్నారు.

ఆదివారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్



ప్రజాపక్షం/రామగిరి : ప్రజలకు పోలీసు శాఖ మరింత చేరువ కావడంతోపాటు గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ లక్ష్యంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు.రామగిరి మండలం ఆదివారంపేట గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంథని సీఐ స్వామి పాల్గొని ప్రజలతో మాట్లాడారు.ఈ సందర్భంగా సీఐ స్వామి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఆన్‌లైన్ మోసాలు,గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్,అనుమానాస్పద లింకుల విషయంలో జాగ్రత్తలు పాటించాలని వివరించారు.పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటారని, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. ప్రజలు పోలీసులపై నమ్మకంతో తమ సమస్యలను తెలియజేయాలని, గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ద్వారా ప్రజలు, పోలీసుల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని, ప్రజల సహకారంతో నేరరహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని పోలీసు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగిరి, ముత్తారం ఎస్సైలు తాడవేని శ్రీనివాస్,రవికుమార్, సర్పంచ్, ఉపసర్పంచ్,ప్రజలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం.. అహర్నిశలు శ్రమిస్తా

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మండలంలో తెలంగాణ రక్షణ సేన పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని నూతన మండల అధ్యక్షుడు మల్యాల కరుణాకర్,మండల ప్రధాన కార్యదర్శి పోసాని కృష్ణ అన్నారు.పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తనపై సుల్తానాబాద్ మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు గాను తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు, జిల్లా అధ్యక్షురాలు స్వప్నకు,పేద్ యూనియన్ విభాగం జిల్లా అధ్యక్షుడు బొంగోని శంకర్ గౌడ్ కు ఇతర నాయకులకు కర్ణకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను పార్టీ కి చెందిన నాయకులు శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు సిర్రవేని స్వప్న,నియోజక వర్గ ఇన్‌చార్జి శైలేంద్ర కొమురయ్య, తెలంగాణ రక్షణ సేన ట్రేడ్ యూనియన్ విభాగం జిల్లా అధ్యక్షుడు బొంగోని శంకర్ గౌడ్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్,తదితర నాయకులు నూతన మండల అధ్యక్షుడు మల్యాల కరుణాకర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సూర్యనారాయణ,రమేష్, కందుకూరి సురేష్,మహిళా నాయకులు సాగర్ల వాసవి,మొలుగురి స్వప్న,దాసరి అంజలి,తదితరులు పాల్గొన్నారు.

వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుకు రైతులు మొగ్గు చూపాలి

ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం : తక్కువ వర్షపాతం,భూగర్భ జలాల తగ్గుదల దృష్ట్యా రైతులు వరికి ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుము,శనగ,జొన్న,మొక్కజొన్న తదితర ఆరుతడి పంటలు సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ మండల రైతులకు సూచించారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన భూతీ బచావో అభియాన్‌లో ఆయన మాట్లాడుతూ, తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చన్నారు.ఎలోనినో పరిస్థితుల్లో భూగర్భ జలాల రీచార్జ్‌కు ప్రాధాన్యత నిస్తూ చెరువుల నుంచి సాగునీరు విడుదల చేయడం లేదని ఇరిగేషన్ ఏఈ చేతన్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేయాలని తహసీల్దార్ వర ప్రసాద్ కోరారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ కవిత, సర్పంచ్ బద్దం గోపి, సింగిల్ విండో చైర్మన్ జిల్లాల పవన్,ఏఈఓ వినోద్, రైతులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు అభినందనల వెల్లువ

ప్రజాపక్షం/ధర్మపురి : జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన పీఎం శ్రీ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ధర్మపురి మండలంలోని మగ్గిడి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు.బాలుర విభాగంలో విజేతలుగా,బాలికల విభాగంలో రన్నరప్‌గా నిలిచారు. అలాగే ఈ నెల 5, 6 తేదీల్లో హైదరాబాద్ పోలీస్ అకాడమీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు బాలుర, బాలికల విభాగాల్లో ముగ్గురేసి విద్యార్థులు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహేష్, ఫిజికల్ డైరెక్టర్ తమ్మిడి రాజేందర్,అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితురాలికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామానికి చెందిన ఒడ్నాల అమృత అనే నిరుపేద మహిళ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ సామాజిక సేవకులు ఎడమల భోజేందర్ రెడ్డి బుధవారం హాస్పిటల్‌కు వెళ్లి బాధితురాలిని పరామర్శించారు.ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న భోజేందర్ రెడ్డి, ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా రూ.5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.బాధితురాలి కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శంకరావుపేట ఉప సర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి,ఏలేటి లింగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు .

విర్ధండిలో ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి

ప్రజాపక్షం / కౌటాలఃఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం కొమురం భీమ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని కాంగ్రెస్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి నైతం శీతల్ అన్నారు. బుధవారం కౌటాల మండలం విర్ధండి గ్రామంలో ఆదివాసీ వీర యోధుడు కొమురం భీమ్ 86వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నైతం శీతల్ మాట్లాడుతూ.. జల్–జంగల్–జమీన్ నినాదంతో ఆదివాసీల విముక్తికి పోరాడిన భీమ్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గణపతి, మాజీ డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మంతయ్య పాల్గొన్నారు.

దుకాణాలపై అధికారుల తనిఖీలు

ప్రజాపక్షం / కాగజ్‌నగర్ ఃకాగజ్‌నగర్ పట్టణంలో నిబంధనలు ఉల్లంఘించిన బియ్యం దుకాణాలు, రిటైల్ స్టోర్లపై అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. బుధవారం గోల్ బజార్‌లో తనిఖీలు నిర్వహించగా, 26 కిలోల బస్తాల్లో కేవలం 25 కిలోల బియ్యం మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. నిబంధనలు అతిక్రమించిన సతీష్ కిరాణా, వైద్య రవికుమార్ కిరాణా, బుక్క రాములు కిరాణా, పండరినాథ్ దుకాణాలపై చర్యలు తీసుకోనున్నారు. రిలయన్స్ స్మార్ట్ పాయింట్‌లో తూనిక యంత్రంలో వ్యత్యాసాలు ఉండటంతో కేసులు నమోదు చేశారు. నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో డిసివోఒ వాజిద్ అలీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌కుమార్, లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ అజీజ్ పాషా, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం.. కంజర్‌లో చెత్తబుట్టల పంపిణీ

ప్రజా పక్షం /దిలావర్‌పూర్ : పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి,పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పాలనే ఉద్దేశంతో దిలావర్‌పూర్ మండలంలోని కంజర్ గ్రామంలో సర్పంచ్ షేరు చందు చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.పరిశుభ్రత పాటించడం ద్వారా గ్రామాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బరు కుంట గంగారం, పంచాయతీ కార్యదర్శి సుధాకర్,వార్డు సభ్యులు రమేష్, బాసిత్,డైరెక్టర్ సాయన్న, పాల్గొన్నారు.

నక్కలవాడ గ్రామంలో డ్రైన్ ఎండ్ కమ్యూనిటీ సోక్‌పిట్ నిర్మాణం పూర్తి

ప్రజాపక్షం/బోథ్ ఃబోథ్ మండమలోని నక్కలవాడ గ్రామపంచాయతీ పరిధిలోని నక్కలవాడ గ్రామంలో స్వచ్ఛ భారత్ మిషన్ పథకంలో భాగం డ్రైన్ ఎండ్ కమ్యూనిటీ సోక్‌పిట్ నిర్మాణ పనులను పూర్తి చేయడం జరిగింది సర్పంచ్ అడప నవీన్ తెలిపారు.గ్రామంలోని ప్రతి నీటి చుక్కను వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చేసి,భూగర్భజలాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ పనులను చేపట్టడం జరిగింది అని తెలిపారు.వర్షపు నీరు ఇతర నీటిని భూమిలోకి ఇంకించడంతో భూగర్భ జలమట్టం పెరగడంతో పాటు,గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు ఈ నిర్మాణాలు ఎంతగానోఉపయోగపడనున్నాయి అని తెలిపారు.

వాడివేడిగా సర్వసభ్య సమావేశం

అధికారుల గైర్హాజరుపై సర్పంచుల ఆగ్రహం



ప్రజాపక్షం / కెరిమేరిఃమండల సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడంపై సర్పంచులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సభను బహిష్కరించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ సాయికుమార్ గౌడ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలోని 19 శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా కేవలం 10 మంది మాత్రమే రావడంతో సర్పంచులు ప్రత్యేక అధికారి, డిఎఒ వెంకట్‌ను నిలదీసి బయటకు వెళ్లిపోయారు. తాను బాధ్యతలు చేపట్టిన మొదటి సమావేశం కావడంతో సమస్యలను పరిష్కరిస్తానని ఎంపిడిఒ నచ్చజెప్పడంతో సర్పంచులు తిరిగి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఒ యుగేందర్, ఎపిఒ మల్లయ్య, విద్యుత్ శాఖ ప్రతినిధి రమేష్, ఫారెస్ట్ సెక్షన్ అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ సిడిపిఒ ఫాతిమా, ఐకెపి ఎపిఎం ముక్తేశ్వర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ తమ శాఖల నివేదికలను చదివి వినిపించారు. గ్రామాల్లో చేపట్టిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని, వేలాడుతున్న విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని సర్పంచులు కోరారు. ఎల్ నినో ప్రభావంతో పత్తి దిగుబడి తగ్గి నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి పరిహారం అందేలా చూడాలని, అభివృద్ధి పనులకు అటవీ శాఖ అధికారులు ఆటంకం కలిగించవద్దని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రత్యేక అధికారి వెంకట్, ఎంపిడిఒ సాయికుమార్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ పనుల నిధుల వివరాల నమోదుకు ప్రత్యేక వెబ్‌సైట్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. వర్షపాతం తగ్గడంతో పంట నష్టంపై నివేదిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారని, నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

పెంచికలపేట్ ఎంపిడిఒ తీరుపై ప్రజల్లో అనుమానాలు



ప్రజాపక్షం / పెంచికలపేట్ఃకొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట్ మండల ఎంపిడిఒ కార్యాలయం పనితీరుపై స్థానిక ప్రజలలో తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అధికారులు సరైన సమాచారం, అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమవుతున్నారనే భావన వ్యక్తమవుతోంది. మండలంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచుల మధ్య సమన్వయం లోపించి విభేదాలు తలెత్తుతుండటం చర్చనీయాంశంగా మారింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి దృష్టికి సమస్యలు వెళ్లినప్పటికీ, వాటిని పరిష్కరించకుండా పలు గ్రామ పంచాయతీలకు కార్యదర్శులను ఆకస్మికంగా బదిలీ చేస్తూ విషయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని నిజమైన నిరుపేద అర్హులను పక్కనపెట్టి, స్థానిక నాయకులు, అధికారుల అండదండలతో అనర్హులకు లబ్ధి చేకూరుస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల ప్రజావాణి కార్యక్రమంలో ఎన్ని దరఖాస్తులు సమర్పించినా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, అర్హులైన నిరుపేదలకు న్యాయం జరగడం లేదని బాధితులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

24 డిమాండ్ల ఒప్పందాలను వెంటనే అమలు చేయాలి



ప్రజాపక్షం / శ్రీరాంపూర్ఃసింగరేణి కార్మికుల సమస్యలపై కుదిరిన 24 డిమాండ్ల ఒప్పందాలను యాజమాన్యం తక్షణమే అమలు చేయాలని గుర్తింపు సంఘం ఎఐటియుసి డిమాండ్ చేసింది. బుధవారం శ్రీరాంపూర్ జిఎం కార్యాలయం ఎదుట యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కె. బాజీ సైదా మాట్లాడుతూ కార్మిక శాఖ కమిషనర్ సమక్షంలో కుదిరిన ఒప్పందాన్ని అమలు చేయకుండా కాలయాపన చేయడం అన్యాయమన్నారు. పెండింగ్ డిపెండెంట్లకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని, నిలిపివేసిన మెడికల్ బోర్డును పునరుద్ధరించాలని కోరారు. మారుపేర్ల సమస్యల్లోని 3545 ఏళ్ల అభ్యర్థులకు నియామకాలు చేపట్టాలని, సొంతింటి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గనుల్లో రక్షణ పరికరాలు, యంత్రాల విడిభాగాలు సరఫరా చేయడంతో పాటు జెన్కో, ట్రాన్స్కో నుంచి రావాల్సిన రూ.59 వేల కోట్ల బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పించాలని పేర్కొన్నారు. లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తూ జిఎం ఎం. శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు రాచర్ల చంద్రమోహన్, సంపత్, అఫ్రోజ్ ఖాన్, గొరై నర్సయ్య, గండి సతీష్, సురేష్, గుణిగంటి నర్సింగారావు, సారయ్య, మోతే లచ్చన్న, నవీన్ రెడ్డి, సదానందం, గజ్జి రమేష్ పాల్గొన్నారు.

భైంసా గ్రీవెన్స్ డేలో ప్రజల సమస్యలు స్వయంగా విన్న ఎస్పి



ప్రజాపక్షం/భైంసా ఃభైంసా పట్టణంలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు.ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి,చట్టప్రకారం చర్యలు తీసుకొని సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.కుటుంబ సమస్యలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలతో మాట్లాడి కౌన్సిలింగ్ నిర్వహించారు. సమస్యలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకునేలా సూచనలు చేశారు.భైంసాలోనే కౌన్సిలింగ్ సదుపాయం కల్పించడంతో బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిధంగా గతంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలలో వచ్చిన ఫిర్యాదుల్లో ఇంకా పరిష్కారం కానివాటిపై ఎస్పీ సమీక్షించారు.పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు గ్రీవెన్స్ డే మంచి అవకాశమని, ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు.

భీమ్‌గల్ ఎస్ఐగా చిరంజీవి బాధ్యతల స్వీకరణ

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : భీమ్‌గల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఎం. చిరంజీవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ తిరుపతి బదిలీ కావడంతో ఆయన స్థానంలో చిరంజీవి నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన ఎస్ఐ జిల్లా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్యను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ, మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సమస్యల పరిష్కారానికి నేరాల నియంత్రణకు కృషి చేస్తానని తెలిపారు.

లైసెన్స్ ఉంటేనే బాణసంచా విక్రయించాలి

జైనూర్ ఎస్ఐ రవికుమార్

ప్రజాపక్షం /జైనూర్ఃలైసెన్స్ లేకుండా బాణసంచా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జైనూర్ ఎస్ఐ గోదారి రవికుమార్ హెచ్చరించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడారు. వ్యాపారులు ఎక్స్ ప్లోజివ్స్ నిబంధనల ప్రకారం అనుమతించిన ప్రదేశాల్లోనే దుకాణాలు ఏర్పాటు చేయాలని, నిషేధిత, నాణ్యత లేని క్రాకర్స్ అమ్మరాదని స్పష్టం చేశారు. దుకాణాల వద్ద అగ్నిమాపక పరికరాలు ఉంచాలని, ధూమపానం, మంటలకు తావివ్వకుండా నిర్ణీత పరిమితి మేరకే నిల్వ చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు, వదంతులు వ్యాప్తి చేస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు. అనుమానాస్పద సమాచారముంటే పోలీసులకు తెలపాలని, ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆయన కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలే లక్ష్యం

ఎఎంసి చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ

ప్రజాపక్షం / జన్నారంఃఅర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎఎంసి చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ అన్నారు. జన్నారం మండలంలోని ధర్మారం గ్రామ పంచాయతీలో లబ్ధిదారులకు ఆయన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, పథకాలు పొందేందుకు రేషన్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఫలాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆత్రం గోదావరి మారుతి, ఉపసర్పంచ్ దుర్గం మహేందర్, మాజీ సర్పంచ్ దుర్గం గంగాధర్, గ్రామ పంచాయతీ అధికారి ప్రవీణ్, వార్డు సభ్యుడు రాచకొండ రాజేష్, మాజీ వార్డు సభ్యుడు నేరెళ్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

సర్పంచ్ పెందోర్ ఆనందరావు

ప్రజాపక్షం / కెరమెరిఃవిద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సర్పంచ్ పెందోర్ ఆనందరావు అన్నారు. బుధవారం చింతకర్ర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయం వృథా చేయకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటించాలన్నారు. ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకుంటూ సమాజం పట్ల బాధ్యత కలిగిన ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు పెందోర్ శ్రీనివాస్, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సెడ్మాకీ తుకారాం, సేవా సమితి సభ్యులు కంబాల వినేష్, అడ రాంచందర్, ఆనంద్, ప్రకాష్ వసకే, గుణవంత్, ఉపాధ్యాయురాలు మహేశ్వరి, గ్రామస్థులు పాల్గొన్నారు.

అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే చర్యలు

అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి సాదిక్ హుస్సేన్

ప్రజాపక్షం / కెరమెరిఃప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి సాదిక్ హుస్సేన్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని పరండోలి, ముఖధంగుడా, తుమ్మగూడ గ్రామాల్లోని రేషన్ దుకాణాలను అధికారులు తనిఖీ చేశారు. అనంతరం కిరాణా షాపుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాదిక్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన గరిష్ట విక్రయ ధరలకే బియ్యం విక్రయించాలని స్పష్టం చేశారు. బిపిటి, కెఎన్ఎం బియ్యం కిలోకు రూ.66, ఆర్ఎన్ఆర్ తెలంగాణ సోనా కిలోకు రూ.74, హెచ్ఎంటి, జెఎస్ఆర్ బియ్యం కిలోకు రూ.79 మించి విక్రయించరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి ఎక్కువ ధరకు విక్రయిస్తే దుకాణ యజమానులపై కఠిన చర్యలు తప్పవన్నారు.

డిసియంయస్ ఇన్‌చార్జి చైర్‌పర్సన్‌గా అదనపు కలెక్టర్



ప్రజాపక్షం/నిజామాబాద్ : జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసియంయస్) ఇన్‌చార్జి చైర్‌పర్సన్‌గా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాజాగౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.సంబంధిత అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. డీసీయంయస్ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతులకు సహకార రంగం ద్వారా మెరుగైన సేవలందించేందుకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ వారికి సూచించారు.

పల్లె కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా రంజిత్‌కుమార్‌కు అభినందనలు

ప్రజాపక్షం/ఆర్మూర్ : మండలంలోని పల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఎలుక రంజిత్‌కుమార్, సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని నూతన అధ్యక్షులు రంజిత్‌కుమార్ తెలిపారు.గ్రామ శాఖ కార్యదర్శి ఆది శ్రీను, రాంసన్, సాయి గౌడ్, కొంపల్లి భూమేష్ పాల్గొన్నారు.

ఇండియన్ వన్ ఎటిఎం నుండి నకిలీ 500 రూపాయల నోటు

ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్: భీమ్‌గల్ మండల కేంద్రంలో ఇండియన్ వన్ ఎటిఎం నుండి నకిలీ 500 నోటు రావటం స్థానికంగా కలకం రేపింది. బడాభీమ్‌గల్‌కు చెందిన ధరణి బుధవారం ఉదయం 10 గంటలకు ముచ్కూర్ చౌరస్తా వద్ద ఢిల్లీ స్వీట్‌హోమ్ పక్కన ఇండియన్1 ఎటిఎం నుండి రూ.24000 నగదును డ్రా చేశారు. అయితే ఆ నోట్లను పరిశీలించగా వాటిలో ఒక రూ.500 నకిలీ నోటు వచ్చినట్లు ఆమె గుర్తించి వాపోయారు. ఎటిఎంలోనే నకిలీ నోట్లు రావటంపై ధరణి ఆందోళన వ్యక్తం చేస్తూ సంబంధిత ఎటిఎం నిర్వాహకులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

ఇహెచ్ఆర్ఎంఎస్, ఈ-సాంక్షన్స్, వామిస్‌పై అధికారులకు శిక్షణ

ప్రజాపక్షం/నిజామాబాద్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈహెచ్ఆర్ఎంఎస్, ఈసాంక్షన్స్, వామిస్, వర్క్ అకౌంట్స్ అంశాలపై జిల్లాస్థాయి అధికారులకు బుధవారం శిక్షణ నిర్వహించారు. జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జిల్లా ట్రెజరీ అధికారి దశరథ్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ జరగగా అదనపు రాజాగౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ నిధుల మంజూరు ప్రక్రియ, వామిస్‌తో పనులకు సంబంధించిన ఆర్థిక, అకౌంట్స్ నిర్వహణ విధానాలపై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించారు. ఆయా ఆన్‌లైన్ వ్యవస్థల వినియోగం, వాటితో చేపట్టాల్సిన విధివిధానాలు, ప్రభుత్వ మార్గదర్శకాల అమలుపై వివరించారు.

దోపిడీ, పీడన లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

సిపిఐ (ఎంఎల్) కోల్‌బెల్ట్ కార్యదర్శి సంగతి తిరుపతిరెడ్డి



ప్రజాపక్షం / శ్రీరాంపూర్: దోపిడీ, పీడన లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రజలు ముందుకు సాగాలని సిపిఐ (ఎంఎల్) కోల్‌బెల్ట్ కార్యదర్శి సంగతి తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం శ్రీరాంపూర్ ఆర్‌కె 6 కొత్త రోడ్డు ప్రాంతంలోని అమరవీరుల స్థూపం వద్ద విప్లవ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంగతి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. భూమి, భుక్తి, విముక్తి, కార్మిక రాజ్య స్థాపన లక్ష్యంగా సాగిన విప్లవోద్యమంలో శ్రీరాంపూర్ ప్రాంతానికి చెందిన కొమరక్క, సారక్క, ముక్కెర లచ్చన్న, రెడపాక నారాయణ, పులి శ్రీనివాసులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తి మరువలేనివని పేర్కొన్నారు. అమరవీరులు ఆశించిన లక్ష్యాల సాధన కోసం నిరంతరం పోరాటాలు కొనసాగించడమే వారికిచ్చే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. అనంతరం అరుణోదయ కళాకారులు విప్లవ గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో ఎస్ సి సి డబ్ల్యూఐఎఫ్ టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బ్రహ్మానందం, నాయకులు ఎస్. శేఖర్, మల్లన్న, అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం. జ్యోతి, పిఒడబ్ల్యు నాయకురాలు అనిత, నాయకులు భీముని పోషం, శంకరి సత్యం, రాజు, కిరణ్, ఈశ్వర్, పైడి రాజు, కృష్ణ, శ్రీను, రాజయ్య, లలిత, తిరుపతమ్మ, ముత్తక్క, ఆర్తి, సుజాత, హంస, రాజేశ్వరి, గౌరమ్మ, బూదమ్మ, బంగారమ్మ పాల్గొన్నారు.

సమగ్రంగా బిసి కులగణన చేపట్టకపోవడం విచారకరం



ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్ళు గడిచినప్పటికి ఇప్పటి వరకు కేంద్రంలో ఏ ప్రభుత్వం వచ్చినప్పటికి సమగ్రంగా బిసి కులగణన చేపట్టకపోవడం విచారకరమని జిల్లా జాతీయ బిసి హక్కుల పోరాట సమితి నాయకులు అభిప్రాయపడ్డారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఇస్లాంపురలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ బిసి కమీషన్ ఛైర్‌పర్సన్ సాధ్వి నిరంజన్ జ్యోతికి బహిరంగ లేఖను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధానమంత్రి మోది పార్లమెంటు సాక్షిగా కులగణన చేపడుతామని ప్రకటించినప్పటికి ప్రస్తుతం నిర్వహిస్తున్న జనగణనలో ప్రత్యేకంగా ఓబిసి కాలమ్ ఏర్పాటు చేయకపోవడం బిసి సమాజానికి అన్యాయం చేయడమే అని విమర్శించారు. జనగణనలో ఓబిసి కాలమ్ చేర్చి బిసిల జనాభా లెక్కలు సేకరిస్తే జనాభా దామాషా ప్రకారం బిసిలకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం , స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు , విద్యా, ఉద్యోగ రంగాల్లో తగిన అవకాశాలు కల్పించాల్సి వస్తుందనే ఉద్దేశ్యంతోనే నిర్లక్ష్యం చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ బిసిల న్యాయమైన డిమాండ్‌ను, బిసి సమాజ ఉద్యమ ఆకాంక్షను గుర్తించి జనగణనలో ఓబిసి కాలమ్ ఏర్పాటు చేసి బిసిలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పెద్దల చంద్రకాంత్, రాష్ట్ర నాయకులు గజ్జల వెంకటయ్య, కడారి సాయికిరణ్ పాల్గొన్నారు.

వికసిత భారత్‌లో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం కావాలి

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : వికసిత్ భారత్ 2047 లో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం అయి దేవ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి కోరారు. బుధవారం వికసిత్ భారత్‌లో భాగంగా దేశ నిర్మాణంలో యువతను భాగస్వామ్యం చేసి వారి ఆలోచనలు తెలుసుకోనే కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల పట్టణ మిమ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో నిర్వహించిన యువ కాంక్లేవ్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోది ఆశయం మేరకు 2047 కల్ల భారతదేశం ప్రపంచంలో మొదటి స్థానంలో ఉండాలంటే ఎలాంటి ఆలోచనలతో ముందుకు వెళ్ళాలని దేశ అభివృద్ధి కోసం విద్యా, ఉపాధి , పరిశ్రమల స్థాపన, వ్యవసాయ రంగాల్లో సంస్కరణలు పై యువత తమ అభిప్రాయాలను తెలియజేయడం జరుగుతుంధన్నారు. భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా అభివృద్ధి చేయడంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అమిరిశెట్టి రాజ్‌కుమార్, వంగపల్లి వెంకటేశ్వర్‌రావు, ఆకుల అశోక్‌వర్ధన్, సత్యనారాయణ, కమలాకర్‌రావు, రాకేష్ రేన్వా, బింగి ప్రవీణ్, తరుణ్‌సింగ్, కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్ విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లలను ఉన్నత చదువులు చదివించాలి

మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

ప్రజాపక్షం / కాసిపేట: ఆదివాసీ బిడ్డలు ఉన్నత చదువులు చదివి ఉన్నతాధికారులుగా ఎదిగినప్పుడే సమాజంలోని సమస్యలు పరిష్కారమవుతాయని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం సల్వలవాగు వద్ద నిర్వహించిన దండారి దర్బార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాల ప్రజలు పిల్లల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దండారి వేడుకల కోసం రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాల్ మంజూరు చేసినా, అటవీ శాఖ అధికారుల అభ్యంతరాల వల్ల నిర్మాణం పూర్తి కాలేదని, అందుకు ఆదివాసీలకు క్షమాపణలు చెబుతున్నానని తెలిపారు. భవిష్యత్తులో ఆదివాసీల హక్కుల కోసం ముందుండి పోరాడతానని హామీ ఇచ్చారు. స్థానిక వనరులతో లాభాలు గడిస్తున్న అదానీ సిమెంట్ కంపెనీ యాజమాన్యం స్థానిక ప్రాంతాల అభివృద్ధిని విస్మరిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. సాంప్రదాయ ఉత్సవానికి నామమాత్రపు ఏర్పాట్లు చేసి చేతులు దులుపుకుంటే కుదరదని, ఉన్నతాధికారులు స్వయంగా వచ్చి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ

ఎసిఎంఒ పూర్కా ఉద్దవ్

ప్రజాపక్షం/పెంచికలపేట్: పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఎసిఎంఒ పూర్కా ఉద్దవ్ ఆదేశించారు. బుధవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట్ మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించి నిర్వహణ తీరుపై ఆరా తీశారు. పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక 100 రోజుల కార్యక్రమం, మిషన్ లక్ష్యం–2027 అమలును పకడ్బందీగా చేపట్టాలన్నారు. విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు విధుల్లో సమయపాలన పాటిస్తూ విద్యార్థుల విద్యా ప్రగతికి కృషి చేయాలని స్పష్టం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



ఎండిన పంటలను పరిశీలించిన ఎఐకెఎస్ నేత చిలక దేవిదాస్

ప్రజాపక్షం/ఆదిలాబాద్: భీంపూర్ మండలం దానోరా, వాడూర్ గ్రామాల్లో వర్షాభావంతో ఎండిపోయిన పత్తి, సోయా పంటలను బుధవారం ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలక దేవిదాస్ పరిశీలించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఆయన మాట్లాడుతూ వర్షాలు లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. భీంపూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, ఎకరానికి రూ. 50వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక రైతులు, నాయకులు పాల్గొన్నారు.

విరిగిపడుతున్న పాఠశాల భవనం విద్యార్థులకు తప్పని భయం

ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడిగొండ మండలం కుమారి జడ్పీ ఉన్నత పాఠశాల భవనం నాణ్యతా లోపంతో దెబ్బతిని కూలిపోయే ప్రమాదంలో ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో గుత్తేదారు నాసిరకంగా నిర్మించడంతో భవనం గోడలు బీటలు వారాయని, విద్యార్థుల ప్రాణాలకు ముప్పు ఏర్పడిందని పేర్కొన్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే భవనానికి మరమ్మతులు చేపట్టి విద్యార్థుల భద్రతను కాపాడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇస్సూర్ అటవీ చెక్‌పోస్ట్ వద్ద సిబ్బంది నిర్లక్ష్యం

ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడిగొండ మండలం ఇస్సూర్ అటవీ శాఖ తనిఖీ కేంద్రం వద్ద సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. 24 గంటలు నిఘా పెట్టాల్సిన చోట అధికారులు వాహనాలను తనిఖీ చేయకుండా గదుల్లో మొబైల్స్‌తో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. చెక్‌పోస్టుల్లో ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయని, అధికారులు స్పందించి నిరంతరం తనిఖీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

బొరిగాం గ్రామంలో రూ. కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడిగొండ మండలం బొరిగాం గ్రామంలో బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. వర్షపు నీటి ముంపు నివారణకు రూ. 3 కోట్లతో రిటర్నింగ్ వాల్, రూ.10లక్షలతో మహిళా సంఘం భవనం రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాల్, రూ.10 లక్షలతో జగదాంబ దేవి ఆలయ కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఎంపిపిఎస్ పాఠశాలను పరిశీలించారు. గ్రామస్తులు ఐక్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి సజన్, సర్పంచ్ వినేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్ 10 తులాల బంగారం స్వాధీనం

ప్రజాపక్షం/మావల: ఆటోల్లో మహిళలకు లిఫ్ట్ ఇచ్చి మెడలోని బంగారు గొలుసులను చోరీ చేసే అంతరాష్ట్ర దొంగల ముఠాను ఆదిలాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురు మహిళలు సహా 8 మందిని అరెస్ట్ చేసి వారి నుంచి 10 తులాల బంగారం, కారు, ఆటో, 5 ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. వార్ధాకు చెందిన ఈ ముఠా తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్‌లలో చోరీలకు పాల్పడేదని, ఆదిలాబాద్, నిర్మల్‌లలో 6 నేరాలు చేసినట్లు వెల్లడించారు. కేసును ఛేదించిన అధికారులకు ఎస్పీ రివార్డులు అందజేశారు.



రైతు సంక్షేమంలో రాజీ పడేదే లేదు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : రైతుల సంక్షేమం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడదని,రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజకు గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు.సుల్తానాబాద్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) సుద్దాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం సుద్దాల, అల్లీపూర్ గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు.మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ భాస్కర్ రెడ్డి, దామోదర్ రావు, అల్లిపూర్ సర్పంచ్ కోదాటి సాయికిరణ్, ఓజ్జ సంపత్, కాసర్ల అనంత రెడ్డి, మల్లయ్య,రాజేందర్,రాకేష్,సీతఓ సతీష్,సిసి లలిత,ఏపీఎం కనుకయ్య,సుజాత,స్వప్న,శామల,కోమలత,స్థానిక ప్రజాప్రతినిధులు, సహకార సంఘం పాలకవర్గ సభ్యులు,వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పచ్చని పల్లెలో గుడుంబా రక్కసి

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో గుడుంబా రక్కసి మళ్లీ గుప్పుమంటోంది. కొద్దిరోజులుగా ప్రశాంతంగా ఉన్న ఈ పచ్చని పల్లెలో, గత కొద్ది నెలలుగా గుడుంబా అమ్మకాలు విచ్చలవిడిగా, జోరుగా కొనసాగుతున్నాయి. గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఈ అక్రమ వ్యాపారంతో గ్రామంలోని పలువురు ఈ వ్యసనానికి బానిసలై తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారు.నిర్వాహకులు ఎవరికీ తెలియకుండా అడవి శ్రీరాంపూర్ గ్రామ శివార్లలోని అటవీ ప్రాంతాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది.ఈ విచ్చలవిడి అమ్మకాలకు,అటవీ ప్రాంతంలో సాగుతున్న తయారీకి అడ్డుకట్ట వేయకపోతే ఎందరో ప్రాణాలు బలికాక తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఉన్నతాధికారులు స్పందించి అడవి శ్రీరాంపూర్ గ్రామం చుట్టుపక్కల అటవీ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టి గుడుంబాను పూర్తిగా అణచివేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఆరుతడి పంటల సాగుపై అవగాహన

ప్రజాపక్షం/ముత్తారం : రైతులకు ఎల్ నినో ప్రభావం,ఆరుతడి పంటల సాగు,వరి కోయకాలు కాల్చడం వల్ల జరిగే నష్టాలపై బుధవారం ముత్తారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సుదాడి రవీందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యత రోజురోజుకూ భూగర్భ జలాలు తగ్గిపోతున్న విషయాన్ని రైతులు గమనించాలని కోరారు. నీటి ఎద్దడిని తట్టుకునేందుకు గానుసాంప్రదాయ పంటలకు బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.అదేవిధంగా,ప్రస్తుతం వరి కోతలు పూర్తయిన తర్వాత పొలాల్లో వరి కోయ కాలు ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చవద్దని సర్పంచ్ రవీందర్ రావు రైతులకు విజ్ఞప్తి చేశారు.

సింగరేణిలో రాజకీయ జోక్యం వల్లే
ఒప్పంద డిమాండ్‌లు అమలు కావడం లేదు

ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ హెచ్చరిక



ప్రజాపక్షం/పెద్దపల్లి : సింగరేణి లో ఏఐటియుసి తో యాజమాన్యం చేసుకున్న ఒప్పందం డిమాండ్ లు రాజకీయ జోక్యం వల్లే అమలు కావడం లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ఆరోపించారు. బుధవారం సింగరేణి ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో జరిగిన ముట్టడి కార్యక్రమం సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మికుల పెండింగ్ సమస్యల పై ఆగస్టు 27న రీజనల్ లేబర్ కమిషనర్ (ఆర్.ఎల్.సి) వద్ద 23 డిమాండ్లపై కుదిరిన ఒప్పందాన్ని అమలు చేసేందుకు యాజమాన్యం సర్కులర్ లు జారీ చేయాల్సి ఉండగా,జారీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం,యాజమాన్యం కార్మికుల ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి అనేకసార్లు యాజమాన్యం దృష్టికి తెచ్చినా, ధర్నాలు, ఆందోళనలు చేసినా పరిష్కారం కాకపోవడంతో 2026 జూన్ 8న సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. దీనిపై లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన చర్చల్లో ఆగస్టు 27న యాజమాన్యంతో 23 డిమాండ్లపై ఒప్పందం కుదిరిందని, నేటికీ అనేక అంశాలు అమలుకు నోచుకోకపోవడం తో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని ఆయన ఆరోపించారు. సింగరేణి కార్మికుల ప్రధాన డిమాండ్ లు ఐన ప్రతి నెలా మెడికల్ బోర్డు నిర్వహిస్తామని హామీ ఇచ్చి మూడు నెలలు నిర్వహించి ఆపివేయడం అన్యాయమని, అదేవిధంగా మారుపేర్ల సమస్య పై 2022 ఏప్రిల్ లో కుదిరిన ఒప్పందం,ప్రభుత్వ కమిటీ నివేదిక తర్వాత కూడా సమస్య పరిష్కారం కాలేదని, ముఖ్యంగా 3540 సంవత్సరాల వయస్సు గల అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

పరిపాలనా రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా కోశాధికారి రమేష్



ప్రజాపక్షం/పెద్దపల్లి : ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగుల వివరాలు, పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన రికార్డులన్నింటినీ డిజిటలైజేషన్ చేయాలని జిల్లా కోశాధికారి కే. రమేష్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు ఈహెచ్ఆర్ఎంఎస్, ఈ శాంక్షన్ మాడ్యూళ్ల వినియోగంపై జిల్లా కోశాధికారి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి కే.రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగుల పూర్తి వివరాలు, పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన రికార్డుల డిజిటలైజేషన్ కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అక్టోబర్ 17వ తేదీన మార్గదర్శకాలు జారీ చేశారని తెలిపారు. డిజిటలైజేషన్ ప్రక్రియ అమలుకు సంబంధించి ప్రభుత్వం ఇటీవల జీఓ నంబర్లు 138, 139, 141లను విడుదల చేసిందని పేర్కొన్నారు.ఈ విధానం అమలులో భాగంగా ప్రతి జిల్లాలో జిల్లా ట్రెజరీ అధికారిపే అండ్ అకౌంట్స్ అధికారి నోడల్ అధికారులుగా వ్యవహరిస్తూ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకుఈహెచ్ఆర్ఎంఎస్, ఈశాంక్షన్, వామిస్ మాడ్యూళ్ల వినియోగం, అమలుపై శిక్షణ అందిస్తారని వివరించారు.ప్రభుత్వ శాఖల్లో డిజిటలైజేషన్ ద్వారా పరిపాలనా వ్యవహారాల్లో పారదర్శకత పెరుగుతుందని, ఉద్యోగులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు కార్యాలయాల్లో పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ వ్యక్తిగత ఈహెచ్ఆర్ఎంఎస్ ఖాతాలో లాగిన్ అయి,అవసరమైన వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నమోదు ప్రక్రియను నవంబర్ 7వ తేదీలోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

గుడిసెలు లేని తెలంగాణే లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ప్రజాపక్షం /రాయికల్ : రాయికల్ మండలం చింతలూరు గ్రామ మాజీ ఉప సర్పంచ్ దరావత్ ప్రభాకర్ సునీత దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి బుధవారం డాక్టర్ సంజయ్ కుమార్.ఈ సందర్భంగా నూతన దంపతులకు చీరకానుక అందజేసి, ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మొదటి ప్రాధాన్యతగా గుడిసెలు,రేకుల షెడ్లలో నివసిస్తున్న నిరుపేదలకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. స్థానిక నాయకులు షేర్‌వాల్ టెక్నాలజీ, సిమెంట్ బ్రిక్స్‌తో తక్కువ బడ్జెట్‌లో నాణ్యమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టే విధంగా చొరవ తీసుకోవడం అభినందనీయమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.జగిత్యాల నియోజకవర్గంలో గుడిసెల్లో నివసిస్తున్న వారికి, నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. స్థానిక నాయకులు అధికారులు తమ పరిధిలోని అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపికయ్యేలా సహకరించాలని కోరారు. సామాజిక న్యాయం దిశగా అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రాధాన్యత కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన మంత్రి శ్రీధర్‌బాబు

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.సింగరేణి సంస్థ ఆర్ జి1 స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో మచ్చుపేట గ్రామపంచాయతీ పరిధిలోని 22 మంది అభ్యర్థులకు ఎన్.ఎ.సి సెంటర్‌లో వెల్డింగ్ కోర్సులో నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాన్ని ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామ యువతకు ఈ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎంతో కృషి చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామంలోని నిరుద్యోగ యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు.యువత ఇటువంటి సువర్ణ అవకాశాలను సద్వినియోగం చేసుకొని సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని,తద్వారా తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.

బాలికల భద్రత, సాధికారతే లక్ష్యం

ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం : బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదుగుతూ, తమ హక్కులపై అవగాహన కలిగి,భద్రతతో కూడిన భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో సీహెచ్ గణేష్,తహసీల్దార్ వరప్రసాద్ సూచించారు.ఈ సందర్భంగా బుధవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పి యం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికా సాధికారత,కౌమారదశ భద్రతా క్లబ్‌ల ఆధ్వర్యంలో విద్యార్థినులు,తల్లిదండ్రులకు అవగాహన సదస్సు, కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి అనంతరం ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు,పోటీ పరీక్షలపై ప్రముఖ మోటివేషనల్ స్పీకర్లు లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూధన్ రెడ్డి,తాడూరి శ్రీనివాస్, డాక్టర్ నాగేశ్వర్ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.తల్లిదండ్రులు పిల్లల విద్యాభివృద్ధిలో భాగస్వాములై వారికి అండగా నిలవాలని వక్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.రాజన్న,సర్పంచ్ గోపి,విండో చైర్మన్ జిల్లాల పవన్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిర్మల్‌కు బస్సు సర్వీసు..విద్యార్థులకు రింగ్ బస్సు ఏర్పాటు చేయాలి

ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం : నిర్మల్ జిల్లా ప్రయాణికుల సౌకర్యార్థం ములరాంపూర్ సదర్‌మాట్ బ్యారేజీ మీదుగా వేములకుర్తి మీదుగా ప్రత్యేక బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి సర్పంచ్ తరి రామానుజం,గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి మురళి బుధవారం మెట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ డి. హరి, డిప్యూటీ సూపరింటెండెంట్ చంద్రయ్యకు వినతిపత్రం అందజేశారుపజలు,విద్యార్థుల ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ అధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

108, 102 వాహనాలను తనిఖీ చేసిన జిల్లా మేనేజర్

ప్రజాపక్షం /రాయికల్ : రోగులకు నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు అందించడమే లక్ష్యమని జిల్లా మేనేజర్ ఐలయ్య అన్నారు.జగిత్యాల జిల్లా రాయికల్‌లో 108, 102 అత్యవసర సేవల వాహనాలను జిల్లా మేనేజర్ యశోద ఐలయ్య తనిఖీ చేశారు. ముఖ్యంగా రోగుల నుంచి సమాచారం అందిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా సంఘటనా స్థలానికి చేరుకొని, రోగులకు అవసరమైన ప్రథమ చికిత్స అందిస్తూ సురక్షితంగా ఆసుపత్రికి తరలించాలని ఆదేశించారు.ఈఏంటి చెలిమెల మల్లేశం, పైలట్ అతిఫ్ అలీ,102 పైలట్ మారంపల్లి నాగరాజు, పాల్గొన్నారు.

పోషణ బాధ్యత విస్మరించిన కుమారుడు..గిఫ్ట్‌డీడ్ రద్దు

-ప్రజా పక్షం/మల్యాల : వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యతను విస్మరించడంతో కుమారుడి పేరిట గతంలో చేసిన రిజిస్ట్రేషన్ ను అధికారులు రద్దు చేశారు. వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ, సంక్షేమ చట్టం ప్రకారం జగిత్యాల జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈ చర్య తీసుకున్నారు.ఈ వ్యవహారాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ గిఫ్ట్‌డీడ్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మల్యాల శివారు పరిధిలోని సర్వే నంబర్లు 159/2, 160లో ఉన్న వ్యవసాయ భూమికి సంబంధించి ఈ నిర్ణయం తీసుకున్నారు.వృద్ధాప్యంలో తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవనే విషయాన్ని ఈ ఘటన గుర్తుచేస్తోంది.

అధికారులపై ఎస్‌సి, ఎస్‌టి కమిషన్‌కు ఫిర్యాదు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : దసరా ఉత్సవాల సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు తగిన ప్రోటోకాల్ పాటించకుండా, అధికారిక కార్యక్రమాలకు ఆహ్వానించకపోవడంపై విచారణ జరిపించాలని ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు పర్స విజయ్‌కుమార్ జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కోరారు.రామగుండం కార్పొరేషన్, పెద్దపల్లి మున్సిపల్ అధికారుల తీరుపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గతంలో కాళేశ్వరం పుష్కరాల సందర్భంగా ప్రోటోకాల్ ఉల్లంఘనపై కలెక్టర్ గెజిట్ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, మళ్లీ అదే పరిస్థితి నెలకొందని ఫిర్యాదులో పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.